www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 27, జూలై 2024 పేజీలు : 4



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్

- ప్రత్యేక టీముల ఏర్పాటుకు చర్యలు
- దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలని అధికారులతో సమీక్ష సందర్భంగా సూచనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఈ రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన కార్యాలయలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేంలోనే ఎల్.ఆర్.ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్.ఆర్.ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ఎల్.ఆర్.ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచన చేశారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా టీములను రూపొందించుకోవాలని చెప్పారు.సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ద ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ కాట అమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

● ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)





# జూనియర్ కాలేజీకి వెళ్లే దారులు బురదమయం

- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు

**ఓదెల/ పెద్దపల్లి(అక్షరం న్యూస్):** ఓదెల మండలం లో గ్రామీణ పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అనేక వనరులతో సకల సౌకర్యాలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణం చేశారు కళాశాలకు పోవడానికి దారులను మాత్రం మార్చారు దదాపు డి 86 కెనాల్ నుండి అఫ్ కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లే దారి పూర్తిగా బురదమయమై విద్యార్థులకు కాకుండా అధ్యాపకంగా కూడా విపరీత మైన అవస్థ పడుతున్నారు కళాశాలకు సరియైనటువంటి దారి లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు అంతేకాకుండా కళాశాల ఆవరణంలో పూర్తిగా పిచ్చి మొక్కలు నిండిపోయి

మిగతా2 లో..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజగోపాల్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ):** సిజనల్ వ్యాధులు ప్రబ లకుండా ఏ ఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు వైద్యులు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ రాజగోపాల్ అదేశించారు. ఇటీవలే నూతనంగా విధుల్లో చేరడంతో విధి నిర్వహనలో భాగంగా ముస్తాబాద్ మండల పోతుగల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. పార్మసి గది, ల్యాబ్ టెక్నీషన్ గదినీ పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు ఆరోగ్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలందించడానికి కృషి చేయాలనిపేద, మధ్య తరగతికి చెందిన ప్రజలు ఎంతో నమ్మకంతో ఇక్కడకు వస్తారని, ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని తెలిపారు. అవసరమైన మందులను ఎప్పటికప్పుడు ఇండెంట్ ద్వారా తెప్పించుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

2లో..



# సైబర్ నేరగాళ్ల బారినపడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రీజ్..



- బాధితులు వేంటానే స్పందించి ఫిర్యాదు చేయడంతో నగదు సైబర్ నేరగాళ్ల ఖాతాలకు వెళ్లకుండా నిలిపివేత..
- సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వేంటానే 1930/ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే బాధితులకు మేలు..
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

2లో

# జూనియర్ కాలేజీ వెళ్లే దారులు బురదమయం

(మొదటి పేజీ తరువాయి)

భయానక వాతావరణం ఏర్పడుతుందని క్రీడా ప్రాంగణం అదేవిధంగా జాతీయ జెండా గద్దె చుట్టూ పూర్తిగా గడ్డితో నిండిపోయి పెద్ద జంగలి లాగా తయారైందని కళాశాలకు వచ్చే విద్యార్థులు ఉపాధ్యాయులు బురదలో అనేక అవసరం పడుతున్నారు కళాశాలకు చేరగానే చిన్న దారితో కళాశాలకు వెళ్లడం ఏంటాని పలువురు ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వాలు మారిన ప్రజా ప్రతినిధులు మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మాత్రం సరైనటువంటి దారి నిర్మాణం లేదని పలు విమర్శలు ఉన్నాయి సరి అయినటువంటి దారి లేకపోవడం వల్లే విద్యార్థులు కాలేజీలో చేరలేకపోతున్నారని పలు విమర్శలు ఉన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నర్మద. మాట్లాడుతూ కాలేజీలో విద్యార్థులను చేర్పించే విషయంలో వారికి ఎలా చెప్పి చేర్పించాలో అర్థం కావడంలేదని దారి చూస్తే బురదమయం అర కిలోమీటర్ దూరం నుండి పూర్తిగా దారి బురదమయం కావడంతో విద్యార్థులు రాలేకపోతున్నారని ఎంతోమందికి మొరపెట్టుకున్న కళాశాల వెళ్లే దారి మాత్రం నిర్మాణం చేయలేకపోయారు వర్షాకాలం వచ్చిందంటే మోకాలు లోతు బురదలోతులో కాలేజీకి పోయే పరిస్థితి ఇలాంటి పరిస్థితి చూసి విద్యార్థులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇన్ని సంవత్సరాలు అయినా ఏ ఒక్క అధికారి కూడా కాలేజీ గురించి పట్టించుకోవడం లేదని సరైనటువంటి వసతులు ఉన్న కాలేజీకి సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నామని కాలేజీ గ్రౌండ్లో పిచ్చి మొక్కలతో నిండిపోయి ఒక ఎడారిలాగా కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అనేకసార్లు పై అధికారులకు దీనిపై దరఖాస్తు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భావి భారత పౌరులను తయారుచేసే కళాశాలను ఏ విధంగా ఉన్నాయో దీన్ని చూస్తే అర్థమవుతుంది మండలానికి అన్ని వసతులు ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు కళాశాలకు దారులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఎన్నోసార్లు గమనించిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన ఏమాత్రం అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి అదేవిధంగా మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు కూడా అవస్థలు తప్పడం లేదు ఇంత పెద్ద కళాశాలలో నిర్మించి ఎంతో మందిని విద్యావంతులను చేద్దామనే ఒక గొప్ప ఆలోచనతో అన్ని వసతులతో కళాశాలలో నిర్మిస్తే దానికి సరియైనటువంటి దారులు లేక విద్యార్థులు కళాశాలకు రావడం సుముఖత చూపడం లేదని అన్నారు అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి జూనియర్ కాలేజీ వరకు గోడ నిర్మాణం చేశారని ఆ గోడ వెంటనే దారి ఉండటం వల్ల అనేకంగా ట్రాక్టర్లు వ్యవసాయ క్షేత్రాలకు పోవడం వల్ల దారి మొత్తం బురదమయమై విద్యార్థులకు అనేక అవస్థలు పడుతున్నారు అదే రహదారిలో కరెంటు పోల్స్ ఉండడంవల్ల ట్రాక్టర్లు పదారి గోడకు తాకి పదారి గోడ క్రాక్ వచ్చిన సందర్భం ఉంది ఇంత జరిగిన ఏ అధికారి గానీ దీన్ని పట్టించుకోవడంలేదని అన్నారు . ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని దారి నిర్మాణం చేసి విద్యార్థులకు రహదారి సౌకర్యం కల్పించి జూనియర్ కాలేజీ మోడల్ స్కూల్ కు విద్యార్థులు గణనీయంగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# స్త్రీ, పురుషుల బేధా భావములు లేనిదే ఇస్లాం..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జూలై 26 / అక్షర న్యూస్:** ఇస్లాం మతంలో స్త్రీ పురుషుల ఆదిపత్యం లేదని, పురుషులతో స్త్రీలు సమానమని, ఒక మెట్టు స్త్రీలకే ప్రాధాన్యత కలదని, మండల కేంద్రంలోని జామ మసీదు నందు దమ్మపేట మజీద్ కమిటీ చైర్మన్ షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇస్తే మా( దైవమార్గాన్ని తెలియజేయుట) గురించి శుక్రవారం గుంటూరు వాసులు షేక్ అబ్దుల్లా పాల్గొని అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ముస్లిం గా బ్రతకడం అంటే దేవుడి మనపై విధించిన నమాజ్ ను విధిగా నిర్వర్తించాలని, నేడు మన ముస్లింలు కూడా నమాజ్ను విడిచి మూఢాచారాల వైపు పరిగెడుతున్నారని, నిజమైన జన్నత్ నమాజ్ తోనే ఉందని ఆయన తెలియజేశారు. సాధ్యమైనంత వరకు ఇస్లాం యొక్క ఆచరణలను పాటించాలని, ఈరోజు మనం జీవించే జీవితం శాశ్వతం కాదని, రేపు మరణానంతరం అల్లాహ్ దగ్గర జవాబుదారీతనంగా ఉండాలని, ప్రతి ఒక్క ముస్లిం నియమ నిబంధనలు ప్రకారం జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జామా మసీద్ కమిటీ సభ్యులు మసీద్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ గౌడ్, కమిటీ సభ్యులు షేక్ షబ్బీర్ షేక్ రెహమాన్ మహమ్మద్ సాలార్, హాజీ రహీం,ఇమ్రాన్ నజీర్,సమీర్తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం జామా మసీద్ ఆధ్వర్యంలో జోహార్ భోజనాలు ఏర్పాటు చేశారు.






# అమ్మకం ఒకరికి.. రిజిస్ట్రేషన్ మరొకరికి

**- తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 26(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ (మంగళపల్లి) గ్రామానికి చెందిన ఏమునూరి సంపత్ అతని కుటుంబీకులకు చెందిన ఇంటిని తనకు విక్రయించి, మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసాడని బాధితుడు అంబాల బాబు ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం బాధితుడు తన బాధను మీడియాతో వెళ్లబోసుకున్నాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన బాబు కొన్ని సంవత్సరాల క్రితం సంపత్ అనే వ్యక్తికి రూ. 5 లక్షలు అప్పు ఇచ్చాడు. అప్పు తిరిగి ఇవ్వాలని అడుగగా తన వద్ద డబ్బులు లేవని, మా అన్న ఓనేష్ పేరు పై ఇల్లు ఉందని, అది విక్రయిస్తానని చెప్తే కొనుగోలు చేసాడు. ఇల్లు విక్రయిస్తే మరో రూ.4 లక్షలు ఇవ్వాలంటే చెల్లించి విక్రయనామ ఒప్పందం నోటరి ద్వారా చేసుకున్నాడు. కాగా ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకుందామనే క్రమంలో బిక్షపతి అనే మరోక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడని ఆవేదన వ్యక్తం చేసాడు. కొనుగోలు చేసి ఇల్లు మరమ్మత్తులు, ప్రహారి గోడ నిర్మాణం చేసుకున్నట్లు తెలిపాడు. ఇంటి వద్దకు రానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, ఆటో నడుపుకుంటూ జీవించే తాను అప్పులు చేసి సదరు ఇల్లు కొనుగోలు చేసానన్నాడు. తొమ్మిది లక్షలు తీసుకుని మోసం చేసాడని, తనకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తానని బాధితుడు తెలిపాడు.






## మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎన్టీపీసీలో ఘన స్వాగతం



**జ్యోతి నగర్ జూలై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ ను పరిశీలించేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో పలువురు బి ఆర్ ఎస్ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల బృందానికి రామగుండం ఎన్టిపిసి లో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. గురువారం రాత్రి రామగుండం ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ కు చేరుకోని బస చేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కార్మిక నాయకుడు కౌశిక్ హారి, మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణతో పాటు పలువురు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు, శుక్రవారం ఉదయం ఎన్ టి పి సి విఐపి గెస్ట్ హౌస్ నుండి టిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డకు వెళ్తున్న సందర్భంగా అంతర్గాం మాజీ జెడ్పిటిసి నారాయణ దంపతులు కేటీఆర్ కు పూల బొకే అందజేయగా నారాయణ దంపతులకు 36వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

అతిసార, డెంగీ తదితర సీజనల్ వ్యాధులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం కొండాపూర్ గ్రామం లో డ్రై డే కార్యక్రమం ను పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి శుక్రవా రం ఫ్రైడే - డ్రై డే పాటించాలని ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ప్రతి ఇంటిని సందర్శించి నీటి నిల్వలను లేకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీరి వెంట మండల వైద్య అధికారిని గీతాంజలి సి హెచ్ ఓ బాలచంద్రం, పీ హెచ్ ఎన్ జ్యోతి , హెచ్ ఈ ఓ యాదగిరి, జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్స్, వరలక్ష్మి,ప్రసాద్, ఎన్ సి డీ స్టఫ్ నర్స్ భాగ్య, ఎం ఎల్ హెచ్ పీ రజిత, ఫార్మసిస్ట్ సంగీత తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ల బారినపడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రిజ్..

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా మేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్‌లైన్‌లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇన్స్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లిక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిందన్నారు. అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్ట్‌లు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు,స్కీములు,లోన్లు, జాబ్, వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్‌లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళ్లు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. మెసేజ్‌లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 26/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ సాయిరాం హుడా కాలనీ, లాలమ్మ గార్డెన్స్ పైపులైన్ రహదారిలో అభివృద్ధి పనుల పేరుతో తవ్వకాలు జరిపారని, వాటిని పూర్తి చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షా కాలంలో ప్రజల క్షేమం కోసం రహదారి త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వవద్దన్నారు. కానీ కూడలి వద్ద రహదారికి అడ్డుగా రెండు రోజుల క్రితం త్రవ్వకాలు జరిపారన్నారు. ఈ చర్యల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఆంబియన్స్ కోర్టు అపార్ట్మెంట్ వారు యదేచ్ఛగా రహదారి త్రవ్వకాలను సాగిస్తున్నారని, ఈ వర్షాకాలంలో ఆనుకొని ప్రమాదాలు జరిగి ప్రజలకు ప్రాణహాని కలిగించ వచ్చని కావున మణికొండ లోని రహదారి త్రవ్వకాలను వెంటనే ఆపి కేవలం మరమ్మత్తుల పని కొనసాగించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు కోరారు.

## వరి నాట్లతో తండావాసుల నిరసన



**హనుమకొండ/భీమదేవ రపల్లి/జూలై 26(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నరహరి తండా ప్రధాన రహదారి బురద గుంటగా మారి తండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ శుక్రవారం తండావాసులు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి వీలు లేకుండా తయారైందని, రోడ్డు కోసం పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని తండావాసులు ఆరోపించారు. ప్రతి వర్షాకాలంలో బురదగా మారిన రోడ్డు వల్ల నరకం అనుభవిస్తున్నామని రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి నరహరి తండాకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 26/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధి బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి ఆధ్వర్యంలో ఆమె నివాసం లో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలందరూ గోరింటాకు పెట్టుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తలత గౌడ్, సుమ నలిని, అన్ను, సంధ్య అనూష, అన్నపూర్ణ, ప్రియా, బిందు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం





**- తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 26/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, పద్మశాలిపురంలోని బోనాల పండుగ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాలలో బోనాల పండుగ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పన కోసం జీహెచ్ ఎంసీ, జలమండలి అధికారులతో, బస్తీ వాసులతో కలసి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా మధుబన్ కాలనీలోని పద్మశాలిపురం, రోడ్డు ప్యాచ్ వర్క్స్, అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలినడకన దేవాలయానికి వచ్చే భక్తులకు, ప్రజలకు, ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బోనాల పండుగ ఉత్సవాల దృష్ట్యా అభివృద్ధి పనులలో నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. సానిటేషన్, స్ట్రీట్ లైట్స్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. బోనాల పండుగ దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకుని పనులను ప్రారంభించి నందుకు, చేయిస్తున్నందుకు బస్తీ నాయకులు, బస్తీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో బోనాల పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్వీ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్ , అవినాశ్, మల్లికార్జున్, ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి సూపర్ వైజర్ వినయ్, ఎస్ఎఫ్ఐ జాషువా, జిహెచ్ఎంసి సిబ్బంది, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా క్రాంతి జూనియర్ కళాశాలలో వన మహోత్సవం







**ఖమ్మం/వైరా జూలై 26 (అక్షరంన్యూస్):** వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మాకే నామ్: అభియాన్, కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆవరణ శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి నాటిన వాటిని సంరక్షించాలని పచ్చని ప్రకృతి ద్వారా మానవజాతి మనుగడ ఉంటుందని లేకపోతే రాబోయే కాలానికి ప్రాణవాయువు సమస్య ఎదురవుతుందని అందుకని :ఈచ్ వన్ వన్ ప్లాంట్ :నినాదంతో మొక్కలు నాటి పోషణ కూడా చూడాలని ముఖ్యంగా విద్యార్థులు మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను మారుమూల గ్రామాలలో తెలియజేయాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తీసుకొని ఈ వన మహోత్సవంలో అందరిని భాగస్వాములను చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పిఓ లింగారావు, కృష్ణారావు, నాగలక్ష్మి ,వేణు, చైతన్య, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# బ్లూక్రాస్ కేంద్రాన్ని పరిశీలించిన చైర్మెన్లు, కమిషనర్లు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 26/ అక్షరం న్యూస్ :** బ్లూ క్రాస్ వారి ఆధ్వర్యంలో సిడిఎంఏ డైరెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ యొక్క చైర్మన్లు, కమిషనర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు బ్లూ క్రాస్ సంస్థ వాళ్లు యానిమల్ బర్త్ కంట్రోల్ ఎలా చేస్తున్నారో బ్లూ క్రాస్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ మున్సిపాలిటీలలో కూడా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యానిమల్స్ వెల్ఫేర్, సినీ నటి అమల, నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ మున్సిపాలిటీ ఛైర్మన్స్, కమిషనర్లు శానిటేషన్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో

# అఖండ భజన కరపత్రం ఆవిష్కరణ





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -26(అక్షరం న్యూస్ ):** నీ గానమే నా ప్రాణము అనే ఆధ్యాత్మిక కార్యక్రమం 40వ వేదికగా ఈనెల 4నఅఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆగస్ట్ 4 వ తేదీన ఆదివారం రాచర్ల గొల్లపల్లి-బొప్పపూర్ గ్రామంలో హేమాద్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ముస్తాబాద్ రాజు గురు స్వామి తెలిపారు స్థానిక అయ్యప్ప భక్తుల తో కలిసి ముస్తాబాద్ మండల కేంద్రం లో గోడ ప్రతిని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ భజన కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గోపూజ,అఖండ జ్యోతి ప్రజ్వలన తో పాటు ఆలయంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు. పడి పూజ మహోత్సవం నిర్వహిస్తు న్న ట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమంలో రాజు దేశ్పాండే, రాజు గురుస్వామి, కొండ దేవయ్య, ఎరుకల సూర్యప్రకాష్, శ్రీనివాస్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కేంద్రీయ విద్యాలయ రీజియన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు





**.జ్యోతి నగర్ జూలై 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయి క్రీడా కారులుగా ఎదగాలని ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు అన్నారు. రామగుండం ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన హైదరాబాద్ రీజియన్ పరిధి కేవీ స్కూల్ బాలికల బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిసాయి. హోరాహోరీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు .

ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న బాలికలందరని అభినందిస్తూ , బాలికలందరూ మరింత పట్టుదలతో క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయిలో ఎదిగేందుకు ఇప్పటినుండే కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా బాలికలు అండర్ 19 విభాగంలో విన్నర్ గా గెలుపొందిన జాహ్నవి కాకినాడ కె వి స్కూల్ రన్నర్గా గెలుపొందిన సహర్ష హైదరాబాద్ పీకెట్ కెవిబహుమతులు అంద జేశారు,అదే విధంగా అండర్ 17 లో ఎస్ శ్రీజ ,హైదరాబాద్ పికెట్ రన్నర్ అంగీల్ ,నల్గొండ అండర్ 14 విన్నర్ మనస్వి, హైదరాబాద్ పీకెట్ రన్నర్ గా రాశి కుమారి లకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం సూర్యకుమారి సర్దార్ భాష బ్రహ్మయ్య పంకజ్ పి ఈ టి లు పూజ కృష్ణ పాల్గొన్నారు .

# గౌరవెల్లి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలి

**-భూ నిర్వాసితుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలి**

**-బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**-కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి**



**అక్కన్నపేట/సిద్దిపేట జూలై 26(అక్షరం న్యూస్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేవైఎం అంకన్నపేట మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్వేద మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటాల నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మోసపూరిత హామీ ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి భూ నిర్వాసితుల ఓట్లు దండుకొని ఇప్పటివరకు కూడా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రస్తావనపై మాట్లాడడం లేదని భూ నిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మండల కార్యదర్శిలు కాశబైన సుమ న్, బసిరెడ్డి రాకేష్ రెడ్డి, మోహన్ నాయక్, ఎస్టి మోర్చా అధ్యక్షులు సురేష్, రైనా కిసాన్ మోర్చా అధ్యక్షులు మిట్టపల్లి కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జంగపల్లి అనురాధ సోషల్ మీడియా కన్వీనర్ జంగంపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు యాదగిరి పి శ్రీనివాస్ రెడ్డి, కె ప్రభాకర్ రెడ్డి, జగదీశ్ చారి, చందుపట్ల నాగరాజ్, జన్నారపు కళ్యాణ్, వీర బ్రహ్మాచారి, నేరెళ్ల రమేష్, కొండ్ల సంజీవరెడ్డి, బొంకురి రజినీకాంత్, గుండేపల్లి సాయికుమార్, రవీంద్ర చారి, బొంకూరు వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 26/అక్ష రంన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కామారెడ్డి జిల్లాకు గాని ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఎటువంటి నిధులను రా ష్ట్ర ప్రభుత్వంకేటాయించనందున ప్రభుత్వ తీరుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో శుక్ర వారంఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహ నం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకుఇచ్చిన ఆరు గ్యారెంటీలపై రాష్ట్ర బడ్జెట్లో స్పష్టత లేదని మండిపడ్డారు ప్రాణ హిత చేవెళ్ల ప్రాజెక్టుకు సైతం నిధులను కే టాయించకపోవడం పై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు దీనిపై జిల్లాకు చెందిన ము గ్గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నియోజక వర్గ ప్రజలకుసమాధానంచెప్పాలని డిమాం డ్ చేశారుగతబీఆర్ఎస్ ప్రభుత్వం లో మం జూరై నిర్మాణ దశలో ఉన్న బస్టాండ్ వంద పడకల ఆసుపత్రి మినీ ట్యాంక్ బండ్ తది తర పనులను సైతం పూర్తి చేయని స్థితిలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఉన్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ క న్వీనర్ లింగారావు మండల అధ్యక్షుడు న రసింహులు పార్టీ నాయకులు సత్యం బాల కిషన్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల మహేందర్ ను పరామర్శించిన టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్



**ఓదెల/ పెద్దపల్లి జులై 26(అక్షరం న్యూస్) :** ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి ఆకుల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకుని మృతి చెందిన ఆకుల సాంబయ్య కుమారులైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపిన టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ వారి వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కాల్వ శ్రీరాంపూర్ మేడుదుల రాజ్ కుమార్ , ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, విద్యాసాగర్, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -26(అక్షరం న్యూస్ ):** పారిశుద్ధ్య చర్యలు మండలం మొత్తం చేపట్టాలని కోరుతూ బీ ఆర్ ఎస్ శ్రేణుల వివిధ విభాగల ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల తహసీల్దార్ సురేష్ కు వినతి పత్రం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడు తూ, ముస్తాబాద్ మండలంలో గత 5 రోజులనుంచి ముసురు వర్షాలు కారణంగా దోమలు పెరిగి ప్రజలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. దీని వలన మండలంలో విష జ్వరాలు చాలా గ్రామాల్లో వచ్చే ఆస్కారం ఉందని తెలిపారు.. గ్రామల్లో పారిశుధ్య ము పనులు నిర్వహణలో బ్లీచింగ్, దోమల నివారణకు చర్యలు చేపట్టడం లేదని వీటి వల్ల సీజనల్ వ్యాధులు డెంగ్యూ, విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని గ్రామల్లో ప్రజలు ఆవేదన చెందుతున్నారని. కావున గ్రామల్లో శానిటేషన్ చేసే విధంగా చూసి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి, విద్యార్థి మండల అధ్యక్షుడు ఎండి.నవాజ్, కంచం నర్సింలు, పల్లె సత్యం, ఎండి.జహంగీర్, మిడిదొడ్డి యాదగిరి, శీలం వెంకటేష్, పుల్లూరు శ్రీనివాస్, ప్రశాంత్, గుణశేఖర్, కోనరావుపేట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.